@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక





### ప్రజాదరణ చూసి ఓర్వలేక

# బీఆర్ఎస్ గూండాల దాడులు

## బీఆర్ఎస్ నాయకుల గురువు ఏక్ నెంబర్ అయితే.. విల్లు దో నెంబర్..

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ నవంబర్ 28:

**నియోజకవర్గంలో** కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదారులను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు దారులకు పాల్పడుతూ, పార్టీ లో గుండాలు రోజురోజుకు ఎక్కువైపో తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం బల్మూరు మండల కేంద్రంలో ప్రచారం ముమ్మరంగా చేపట్టడం జరిగింది. మా ప్రచార రథం డ్రైవర్ పై దాడులకు తెగబడిన బి ఆర్ ఎస్ గుండాలు రోజురోజుకు అల్లరి సృష్టిస్తూ ప్రజలను



భయభ్రాంతులను గురి చేస్తున్నారని మండిపడ్డారు. గువ్వల బాలరాజు గుండాయి జానికి ఈనెల 30న గోరి మిగతా 2లో..

# ఈ ధర్మ యుద్ధంలో గెలిచేది కాంగ్రెస్సే



- పాలకుర్తి నియోజకవర్గం ప్రేమాభిమానాలను మర్చిపోం
- ప్రజల కోసం మా జీవితాలను అంకితం చేస్తాం..
- ఓడించడానికి మంత్రి ఎర్రబెల్లి కుట్రలు చేస్తున్నారు..
- యశస్విని రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి..
- తొర్రూర్‌లో రోడ్ షోలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 28:

**ఈ ధర్మ యుద్ధంలో** గెలిచేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డియేనని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ హను మాండ్ల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళ వారం ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో తొర్రూర్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి, రాజేం దర్ రెడ్డితో కలిసి ఝాన్సీరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ కోడలును ఓడించ దానికి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న కుట్రలను తలచుకొని ఝాన్సీరెడ్డి కంటనీరు పెట్టారు. పాలకుర్తి ప్రజలు తమ కుటుంబం పై చూపించిన ప్రేమాభిమానాలను ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. పాలకుర్తి ప్రజల కోసం తమ కుటుంబం ఏత్యాగానికైనా సిద్ధం అని అన్నారు. ఈ ఎన్నికల్లో తమను ఓడించ దానికి మొదటి నుంచి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ముందుగా తనకు టికెట్ రాకుండా అడ్డుకు న్నారని, ఇప్పుడేమో తన కోడలు యశస్విని రెడ్డిని ఓడించడానికి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇబ్బం దులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓ మహిళలు అని కూడా మిగతా 2లో..



# బీఆర్ఎస్ వస్తే దొరల సర్కార్

## కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజా సర్కార్ వస్తుంది..

- బీజేపీ చెప్పిన చోటే ఎంఐఎం అభ్యర్థులు పోటీ
- కాంగ్రెస్‌ను దెబ్బ తీయాలనే 'పతంగి' పార్టీ పోటీ..
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- నాంపల్లిలో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న రాహుల్



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్28:

ఎంఐఎం అభ్యర్థులు ఎక్కడ పోటీ చేయాలో భారతీయ జనతా పార్టీ నిర్ణయిస్తుందని.. బీజేపీ చెప్పిన చోటే ఎంఐఎం అభ్యర్థులు పోటీ చేస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒకటే టీమ్ అని, వారం తా కలిసి పని చేస్తారని మిగతా 2లో..

### తెలంగాణలో లక్షా 30వేల

# ఉద్యోగాలు భర్తీ

- కాంగ్రెస్ రాష్ట్రాల్లో ఒక్క ఉద్యోగం ఎక్కువ ఇచ్చినట్లు చూపండి
- చూపితే వెంటనే ఓట్లు అడగబోం..
- కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ కవిత సవాల్

నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-నవంబర్28:

తెలంగాణలో కన్నా ఎక్కడైనా ఒక్క ఉద్యోగం ఇచ్చినా తామో ఓట్లు అడగబోమని ఎమ్మెల్సీ కవిత సవాల్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. ఉద్యోగాల నియామకంలో తెలంగాణ కంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఒక్క ఉద్యోగమైనా మిగతా 2లో..



### ఎన్నికల నిర్వహణలో

# కట్టుదిట్టమైన చర్యలు

- ప్రలోభాలపై దృష్టి సారించాలి
- మద్యం, నగదు పంపిణీలపై ప్రత్యేక ఫోకస్
- రాష్ట్ర ఎన్నికల నిర్వహణపై కేంద్రం సమీక్ష
- పలు సూచనలు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

2

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

### కామారెడ్డిని దేశం

# గమనిస్తోంది

- తెలంగాణ దశదిశను మార్చే తీర్పు ఇవ్వాలి
- భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ కామారెడ్డిలో పోటీ
- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి-నవంబర్28:

తెలంగాణ దశ దిశను మార్చే తీర్పును కామారెడ్డి ప్రజలు ఇవ్వాలని.. ఇక్కడి తీర్పును దేశం నిశితంగా గమనిస్తోందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డి ప్రాంతంలో భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం మాటలు నమ్మి మోసపోవద్దని.. గొప్ప తీర్పును ఇవ్వాలని కోరారు. కామారెడ్డి ప్రజల తీర్పును దేశం నిశితంగా గమనిస్తోందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసింది ఏమీ లేదని విమర్శించారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా వైశ్యులను కేసీఆర్ సర్కార్ మోసం చేసిందని ఆరోపించారు. ఈ క్రమంలోనే వైశ్య కార్పొరేషన్ మిగతా 2లో..

### కేసీఆర్ రాకతో కామారెడ్డి

# పూర్తిగా మారుతుంది

- ఆ బాధ్యత పూర్తిగా నీనే తీసుకుంటా..
- కేసీఆర్‌కు లోకల్, నాన్‌లోకల్ అని ఉంటుందా?
- కామారెడ్డి రోడ్‌షోలో కేటీఆర్

నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి, నవంబర్28:

ఎన్నికల ప్రచారం చివరి రోజున మంత్రి కేటీఆర్ కామారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. కేసీఆర్ రాకతో కామారెడ్డి పూర్తి గా మారుతుందన్నారు. బీఆర్ఎస్ విడుదల చేసిన మేనిఫెస్టోను మరోసారి ప్రజలకు వివ రించారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి ఇవాళ చివరి రోజు అయినందున బీఆర్ఎస్ నేతలు సభలు, కార్నర్ మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

బుధవారం, 29 నవంబర్, 2023

# కేసీఆర్ రాకతో కామారెడ్డి పూర్తిగా మారుతుంది

**నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి, నవంబర్28:**

ఎన్నికల ప్రచారం చివరి రోజున మంత్రి కేటీఆర్ కామారెడ్డిలో నిర్వహించిన రోడ్?షోలో పాల్గొన్నారు. కేసీఆర్ రాకతో కామారెడ్డి పూర్తిగా మారుతుందని అన్నారు. బీఆర్ఎస్ విడుదల చేసిన మేనిఫెస్టోను మరోసారి ప్రజలకు వివరించారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి ఇవాళ చివరి రోజు అయినందున బీఆర్ఎస్ నేతలు సభలు, కార్నర్ మీటింగ్?లు, రోడ్?షోలతో బీజీగా ఉన్నారు. కేసీఆర్ బరిలో నిలిచిన కామారెడ్డి నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కడ మాట్లాడిన ఆయన కేసీఆర్ రాకతో కామారెడ్డి పూర్తిగా మారిపోతుందని తెలిపారు. ఆ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తానే పూర్తిగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్?కు లోకల్,? నాన్? లోకల్? అని ఉంటుందా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ మినహా.. ఏ రాష్ట్రంలోనూ బీడీ కార్మికులకు పింఛన్లు లేవని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే.. బీజీ కార్మికులకు పింఛను కటాఫ్ డేట్?ను తొలగిస్తామని మాట ఇచ్చారు. రాష్ట్రంలో 4.5 లక్షల మంది బీడీ కార్మికులకు పింఛను ఇస్తున్నామని తెలిపారు. ఈ తొమ్మిదిన్నరేళ్లలో దేశానికి, తెలంగాణకు మోదీ చేసింది శూన్యమని మండిపడ్డారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. బీడీ కార్మికులకు ఇచ్చే ఫించన్?ను దశలవారిగా రూ.5వేలకు పెంచుతామన్న ఆయన.. జనవరిలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. తెల్ల రేషన్?కార్డు ఉన్నవారికి అన్నపూర్ణ పథకం కింద అందరికి సన్నబియ్యం ఇస్తామని తెలిపారు. ఆరు నెలలకో సీఎం మారే మార్పు కావాలా? సిరిసిల్ల ఉరిసిల్లగా మారే మార్పు కావాలా? రైతుబంధు బందయ్యే మార్పు కావాలా? మార్పు కావాలి.. అందుకే తెలంగాణ తెచ్చుకున్నాం. ఒకసారి అందరూ తెలంగాణను ఎందుకు తెచ్చుకున్నామో అందరు ఆలోచించాలని అన్నారు. ఒకసారి కేసీఆర్? కామారెడ్డికి ఎమ్మెల్యే అయితే ఎంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే గోదావరి నీళ్లు కామారెడ్డికి తెచ్చే బాధ్యత కేటీఆర్?దని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ నియోజకవర్గంలో విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ చేసే ఆరోపణలు నమ్మవద్దని ప్రజలను సూచించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కామారెడ్డి రోడ్?షో అనంతరం మంత్రి కేటీఆర్ సిరిసిల్లాలో నిర్వహించిన రోడ్?షోలో పాల్గొన్నారు. అక్కడ మాట్లాడిన ఆయన ఎన్నడు లేని విధంగా చరిత్రలో గుర్తుకుపెట్టుకునేలా సిరిసిల్లాను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి పథకాన్ని, నేతన్నకు బతుకునిచ్చే కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. అన్ని వర్గాలకు మేలు చేసే కార్యక్రమాలు తీసుకువచ్చామని మంత్రి కేటీఆర్ తెలిపారు.

# తెలంగాణలో లక్షా 30వేల ఉద్యోగాలు భర్తీ

(మొదటి పేజీ తరువాయి..)

ఎక్కువ ఇచ్చినట్టు నిరూపిస్తూ తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని కవిత అన్నారు. లేకుంటే రాహుల్ గాంధీ కూడా రాజకీయాల నుంచి తప్పుకుంటారా? అందుకు సిద్ధమా...? అని ఛాలెంజ్ చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తన సవాల్ స్వీకరించాలన్నారు. కాంగ్రెస్ మొసలి కన్నీరును నమ్మితే ప్రజలకు కన్నీళ్లే మిగులుతాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బాండ్ పేపర్ల పేరుతో ఆ పార్టీ సీనియర్ నాయకులు కొత్త డ్రామాకు తెరతీశారని విమర్శించారు. 137 ఏండ్ల చరిత్ర కలిగిన ఆ పార్టీ ఇంత స్థాయికి దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. జీవన్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, భట్టివిక్రమార్క వంటి పెద్ద నాయకులు కూడా బాండ్ పేపర్ రాసివ్వాల్సిన పరిస్థితి ఏర్పడిదంటే ప్రజల్లో ఆ పార్టీ ఎంత విశ్వాసం కోల్పోయిందో అర్థంచేసుకోవచ్చన్నారు. నిజామాబాద్‌లో పార్టీ నాయకుల తో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. కర్ణాటక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఇదేవిధంగా డ్రామా చేసిందన్నారు. 223 సీట్లలో పోటీచేసిన ఆ పార్టీ అభ్యర్థులు హామీలను అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాశారని, కానీ వాటిలో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలుచేయలేక పోయారని విమర్శించారు. కర్ణాటకలో మహిళలకు రూ.2 వేల పెన్షన్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి హామీలను ఇంకా ప్రారంభించ లేదని చెప్పారు. యువనిధి కింది ఇస్తామన్న మొత్తాన్ని కూడా పంపిణీ చేయడం లేదని,బియ్యం పథకానికి తూట్లు పొడిచిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పి బస్సుల సంఖ్యను భారీగా తగ్గించారన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రతిపక్షాలు అబద్దాలను ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం బీజేపీ పాలనలో ఉన్న హర్యానా మొదటి స్థానంలో ఉందని, కాంగ్రెస్ అధికారంలోని రాజస్థాన్ రెండో స్థానంలో ఉందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ కలిసి గత ఐదేండ్లలో 21 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చాయన్నారు. కానీ, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లలో 2.30 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చిందని చెప్పారు. వాటిలో ఇప్పటికే 1.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రైవేటు రంగంలో 30 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరుద్యోగ మీటింగ్‌లు ఆ పార్టీ రాజకీయ నిరుద్యోగతకు నిదర్శనమన్నారు. వాళ్ల మొసలి కన్నీరును నమ్మితే ప్రజలకు కన్నీ?ళ్లే మిగులుతాయన్నారు. 55 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ 6 గంటల కరెంటే ఇచ్చిందని, కానీ తాము వ్యవసాయం, పరిశ్రమలు, ఇండ్లకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టడానికి కాంగ్రెస్ నేతలకు మనసు ఒప్పుకోలేదన్నారు. గతంలో వెయ్యి గ్రామాల్లో ఎ÷-లోరైడ్ సమస్య ఉండేదని, ఇప్పుడు ఒక్క గ్రామంలో కూడా ఎ÷-లోరైడ్ లేదన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో 65 వేల మంచాలు ఏర్పాటు చేసుకున్నామని, నేడు గవర్నమెంట్ హాస్పిటళ్లలో డెలివరీలు బాగా పెరిగాయన్నారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో 6700 కిలోమీటర్ల రోడ్లు నిర్మిస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలోనే 13 వేల కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించిందన్నారు. రెండు పర్యాలయాల్లో ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు.







# ఈ ధర్మయుద్ధంలో గెలిచేది కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి..)

చూడకుండా వార్తా పత్రికల్లో తమను కించపరిచేలా కథనాలు రాయించారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం ఆనందగా భరిస్తామే తప్ప వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తమకు ఒక్క అవకాశం ఇస్తే పాలకుర్తి నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకుంటామని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో యశస్విని రెడ్డిని గెలిపించాలని కోరారు.

కేటీఆర్ అమెరికా నుంచి రాలేదా?: యశస్విని రెడ్డి.. తాము అమెరికా నుంచి వచ్చామని,ఎన్నికలు అయిపోగానే తిరిగి వెళ్లి పోతామంటూ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ తనయుడు కేటీఆర్, ఆయన కూతురు అమెరికా నుంచి వచ్చిన వాళ్లు కాదా అని ఆమె ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉండాలే తప్ప ఎక్కడి నుంచి వస్తే ఏంటని అన్నారు. తామేమైనా విదేశీయులమా అని అన్నారు. ప్రజలకు సేవ చేద్దామని వస్తే తన పలుకుబడి, అధికారం బలంతో మంత్రి దయాకర్ రావు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దాచుకోవడానికో దోచుకోవడానికో తాము



ఇక్కడికి రాలేదని, ప్రజా సేవ చేయడానికే వచ్చామని స్పష్టం చేశారు. ప్రజా సేవ చేయాలంటే ఇన్ని కుట్రలను ఎదర్కోవాలా అన్నారు. మూడుసార్లు దయాకర్ రావును గెలిపిస్తే చేసిన అభివృద్ధి ఏంటనీ ప్రశ్నించారు. దళిత బంధు, బీసీ బంధు, రుణమాఫీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో దగా చేశారన్నారు. పాలకుర్తి నియోజకవర్గం మార్పు కావాలని, ఒకసారి అవకాశం ఇవ్వాలని, ఎమ్మెల్యే గెలిస్తే వచ్చే జీతాన్ని కూడా అభివృద్ధి కోసం ఇస్తానన్నారు. గుర్తూరులో 70 ఎకరాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి పాలకుర్తి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. చెన్నూరు రిజర్వాయర్ ను పూర్తి చేస్తామని అన్నారు. ఈ నెల 30 జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా సేవ చేయాలంటే ఇన్ని కుట్రలను ఎదుర్కోవాలా?: రాజేందర్ రెడ్డి తన ప్రాంతపు ప్రజలకు ప్రజా సేవ చేయాలంటే ఇన్ని కుట్రలను ఎదుర్కోవాల అని ఝాన్సీరెడ్డి భర్త రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తమను ఓడించటానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. కానీ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎవరేంటో తెలుసునని అన్నారు. ఈ ఎన్నికల్లో యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమరాజశేఖర్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ ఇతర ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, యూత్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాదరణ చూసి ఓర్వలేక

# బీఆర్ఎస్ గూండాల దాడులు

(మొదటి పేజీ తరువాయి..)

కట్టనున్న అచ్చంపేట నల్లమల్ల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుల గురువు ఏక్ నిరంజన్ అయితే, దొ నెంబర్ ఇంకొకరన్నారు. టిఆర్ఎస్ పార్టీ దౌర్జన్యాలకు, రౌడీ ఇజాలకు గిరిజన చెంచు మహిళకు తీవ్ర గాయాలు, మరో వ్యక్తికి స్వల్ప గాయాలు ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. వలసవాది అయిన గువ్వల బాలరాజును ఈ ప్రాంతం నుంచి తరిమివేయడానికి ప్రజలు ముక్తకంఠంతో ఎదురుచూస్తున్నారన్నారు. ఈనెల 30వ తేదీన కాంగ్రెస్ పార్టీని అత్యధికత మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి తీరుతారన్నారు. అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వస్తే దొరల సర్కార్

(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే 'పతంగి' పార్టీ పోటీ చేస్తుందన్న ఆయన.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మళ్లీ దొరల సర్కార్ వస్తుందన్నారు. హస్తం పార్టీని గెలిపిస్తే ప్రజల సర్కార్ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటం బీజేపీ విధానమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ వ్యాప్తి చేసిన విద్వేషాన్ని భారత్ జోడో యాత్ర సమయంలో చూశానని తెలిపారు. భారతీయ జనతా పార్టీని ప్రశ్నించినందుకు తనపై 24 కేసులు పెట్టారన్న ఆయన.. ఢిల్లీలో ఎంపీల నివాసం నుంచి తనను వెళ్లగొట్టారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఎంపీ నివాసం నుంచి తనను వెళ్లగొట్టినా బాధపడలేదని.. దేశ ప్రజలందరి గుండెల్లో తనకు ఇల్లు ఉందని బయటికి వచ్చానని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తనపై 24 కేసులు పెట్టిన బీజేపీ.. అవినీతిపరుడైన కేసీఆర్‌పై ఒక్క కేసు కూడా పెట్టలేదని రాహుల్ విమర్శించారు. మోదీ సర్కార్ తెచ్చిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని.. ఆ అవినీతి వల్లే మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిందని ఆరోపించారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మళ్లీ దొరల సర్కార్ వస్తుందన్న ఆయన.. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజల సర్కార్ వస్తుందని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు మెట్రో రైలు ప్రాజెక్టు కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వమని రాహుల్ తెలిపారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ విమానాశ్రయం ఇచ్చింది తమ పార్టీ అని.. ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు మంజూరు చేసిందీ హస్తం పార్టీ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారంలోకి వస్తే పేదల నుంచి కేసీఆర్ దోచుకున్న ప్రతి రూపాయి వసూలు చేసి మళ్లీ పేదల జేబులో వేస్తామని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే ఇస్తామని.. రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామన్న రాహుల్.. మహిళల ఖాతాల్లో ప్రతి నెలా రూ.2500 వేస్తామని చెప్పారు. మరోవైపు.. ఎంఐఎం అభ్యర్థులు ఎక్కడ పోటీ చేయాలో భారతీయ జనతా పార్టీ నిర్ణయిస్తుందని రాహుల్ ఆరోపించారు. బీజేపీ చెప్పిన చోటే ఎంఐఎం అభ్యర్థులు పోటీ చేస్తారని అన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే ఎంఐఎం పోటీ చేస్తుందన్న ఆయన.. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒకటే టీమ్ అని, అవన్నీ కలిసి పని చేస్తారని పేర్కొన్నారు. ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటం బీజేపీ విధానం. బీజేపీ వ్యాప్తి చేసిన విద్వేషాన్ని భారత్ జోడో యాత్ర సమయంలో చూశాను. ఆ పార్టీని ప్రశ్నించినందుకు నాపై 24 కేసులు పెట్టారు. అవినీతిపరుడైన కేసీఆర్‌పై ఒక్క కేసు కూడా లేదు. ఎంఐఎం అభ్యర్థులు ఎక్కడ పోటీ చేయాలో బీజేపీ నిర్ణయిస్తుంది. కాంగ్రెస్‌ను దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే ఎంఐఎం పోటీ చేస్తుంది. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒకటే టీమ్. వారంతా కలిసి పని చేస్తారని అన్నారు.

# ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ/హైదరాబాద్-నవంబర్28:**

ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రలోభాలపై దృష్టి సారించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.మద్యం, నగదు కట్టిడిలో చివరి రెండు రోజులు కీలకమని సీఈసీ తెలిపింది. మావోయిస్టు,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈసీఐ సూచించింది. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల అధికారి, ఇతర అధికారులతో సమీక్షించింది. ఈ కాన్ఫరెన్స్‌కు లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్, నోడల్ ఆఫీసర్ చీఫ్ మహేష్ భగవత్, జిల్లా ఎన్నికల అధికారులు, సీపీలు, ఎస్పీలు హాజరయ్యారు. సీఈఓ వికాస్ రాజ్, ఆయన బృందం కూడా పాల్గొంది. మంగళవారం సాయంత్రం ప్రచార పర్వం ముగియనుండడంతో తీసుకోవాల్సిన చర్యలపై ఇసి సూచనలు చేసింది. 35వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు ,3లక్షల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. 13 జిల్లాల్లో సాయంత్రం 4 గంటలకు ప్రచార గడువు ముగియనుంది. పోలింగ్ టైం ముగియగానే సెగ్మెంట్లు ఖాళీ చేయాలని స్థానికేత రులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. 119 అసెంబ్లీ కేంద్రాలు - 2290 అభ్యర్థులు, ఒకేదశలో ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 60వేల బ్యాలెట్ యూనిట్లు, అదనంగా మరో 14వేలు ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 30వ తేదీ పోలింగ్ నిర్వహించి, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు ముగియడంతో అభ్యంతరకర, రాజకీయపరమైన, బల్క్ ఎస్ఎంఎస్‌ల ప్రసారంపై ఎన్నికల అధికారులు నిషేధం విధించారు. వీటి ప్రసారాలపై నిశితంగా పర్యవేక్షించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు 48 గంటల ముందు నుంచే రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌ల ప్రసారాలను కేంద్ర ఎన్నికల కమిషన్ నిలిపివేయాలని ఆదేశించినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా ఎస్ఎంఎస్‌లు పంపరాదని సూచించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే విచారణ జరిపి భారత శిక్షాస్మృతి ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అయ్యే ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు. మరోవైపు పోలింగ్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. గురువారం ఉదయం 7 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ మొదలవనుంది. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కోలాహలం నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ కొనసాగుతోంది. ఓటర్ స్లిప్పుతోపాటు ఓటరు గుర్తింపు కార్డ్ తీసుకెళ్లి ఓటర్లు అందరూ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. అయితే కారణాలు ఏమైనా కొంతమంది వద్ద ఓటరు ఐడీ కార్డులు లేకపోవచ్చు. అలాంటి వారు కూడా నిస్సందేహంగా ఓటు వేయవచ్చు. అయితే పోలింగ్ బూత్‌కు ప్రభుత్వ ఆమోదం ఉన్న 14గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి దానిని పోలింగ్ బూత్‌కి తీసుకెళ్తే సరిపోతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరం చివరి అంకానికి చేరుకుంది. నవంబర్ 30న 119 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఓటింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీల ఉత్కంఠ పెరుగుతోంది. తమ ప్రాంతంలో వీలైనంత ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొనేలా పార్టీ కార్యకర్తలు కృషి చేస్తున్నారు. ఎన్నికల సంఘం కూడా ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. 2018లో మొత్తం 2,56,94,443 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,04,70,749 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం రాష్ట్రంలో 79.7 శాతం ఓటింగ్ నమోదైంది. 2018లో అత్యధిక, అత్యల్ప ఓటింగ్ జరిగిన మూడు అసెంబ్లీ స్థానాలు ప్రాధాన్యం సంతరించుకుంది. 2018లో తెలంగాణలోని పాలేరు అసెంబ్లీ స్థానంలో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. ఇక్కడ ఓటింగ్ శాతం 92.1 శాతం నమోదైనట్లుగా ఈసీ లెక్కలు చెబుతున్నాయి. ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,08,659 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో మొత్తం 1,92,164 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. 2018లో మధిర అసెంబ్లీ స్థానంలో 92.0 శాతం ఓటింగ్ జరిగింది. ఇక్కడ మొత్తం 2,03,240 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 1,86,943 మంది ఓటు వేశారు. అలేర్ నియోజకవర్గంలో 91.5 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక్కడ మొత్తం 2,09,345 మంది ఓటర్లు ఉండగా.. 1,91,481 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మలక్‌పేట అసెంబ్లీ స్థానంలో 42.4 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక్కడ నమోదైన ఓటర్ల సంఖ్య 2,93,487 కాగా.. కేవలం 1,24,315 మంది మాత్రమే ఓటు వేశారు. యాకుత్‌పురా అసెంబ్లీ స్థానంలో 42.5 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ స్థానంలో నమోదైన ఓటర్లు 3,33,577 కాగా.. కేవలం 1,41,839 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. నాంపల్లి నియోజకవర్గంలో 45.5 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 3,03,521 కాగా, 1,37,972 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# మాజీ ప్రధానిని తలచుకున్న అన్ని పార్టీలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్28:**

తెలంగాణ ఎన్నికల పుణ్యమా అని దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు పేరు మరోమారు మార్మోగింది. ఆయన పేరు పలకకుండా ప్రచారం సాగలేదు. ఈ విషయంలో ప్రధాన పార్టీలన్నీ తమకు అనుకూలంగా పివి పేరును వాడుకున్నాయి. పివిని విస్మరించారని, ఆయన భౌతిక కాయాన్ని ఎఐసిసి కార్యాలయానికి కూడా తీసుకుని రానివ్వలేదని కాంగ్రెస్‌ను ఎండగుతూ బిఆర్ఎస్ ఘాటు విమర్శలు చేసింది. పివికి కనీసం దేశ రాజధానిలో స్మారకం కూడా లేదన్నారు. పివి శతజయంతిని ఘనంగా నిర్వహించినట్లు తెలిపింది. ప్రదాని మోడీ కూడా పివిని కాంగ్రెస్ అవమానించిందని తన ప్రచారంలో తెలిపారు. కాంగ్రెస్ కూడా పివికి తమ పార్టీ గౌరవం ఇచ్చిందని చెప్పుకునే ప్రయత్నం చేసింది. ప్రియాంక లాంటి వారు పివిని స్మరించుకున్నారు. అయితే పివికి న్యాయం చేయాలన్న సంకల్పం బిజెపి ఏనాడూ చేయలేదు. ఆయనకు భారతరత్న ప్రదానం చేయాలని కేంద్రాన్ని కోరుతూ, తెలంగాణ శాసనసభ గతంలోనే తీర్మానం చేసినా బిజెపి పెద్దగా పట్టించుకోలేదు. అలాగే ఇక్కడ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్న బిజెపి ఇప్పటికైనా పివికి గౌరవం దక్కించాలి. ఇటీవలే పి.వి. నరసింహారావు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి పి.వి. పేరు పెట్టాలని కూడా తీర్మానంలో కోరారు. దేశంలో ఊరూపేరు లేని వారికి భారతరత్నలు వచ్చాయి. అయినా పివికి మాత్రం గుర్తింపు రావడం లేదు. మోడీ అధికారం చేపట్టి 9ఏళ్లు దాటినా ఆయన సేవలను గుర్తించడం లేదు. రాజకీయ కోణంలో ప్రణబ్ ముఖర్జీకి ఆయన బతికుండగానే భారతరత్న అందించారు. పివికి మాత్రం ఆ ఖ్యాతి దక్కడం లేదు. పి.వి. నిర్వహించిన పాత్రకు, మొత్తంగా సుదీర్ఘమైన రాజకీయ జీవితానికి, వ్యక్తిగతంగా ఆయనలోని పాండిత్యానికి ఎన్ని బిరుదాలనైనా ఇవ్వవచ్చు. భారతరత్నకు ఆయన అర్హుడు కారని ఎవరూ అనలేరు. తెలంగాణ ప్రభుత్వం పివి సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలు చేసింది.

# కామారెడ్డిని దేశం గమనిస్తోంది

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందన్న ఆయన.. గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే.. వారి కుటుంబానికి రూ.10 లక్షలు, పిల్లల చదువుకు సాయపడేలా హస్తం పార్టీ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో రేవంత్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రేవంత్ పేర్కొన్నారు. కామారెడ్డి ప్రాంతంలో భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఓటుకు రూ.పది వేలు ఇచ్చి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్న రేవంత్.. ఆదమరచి కేసీఆర్‌కు ఓటు వేస్తే రూ.కోట్ల విలువైన భూములను కొల్లగొడతాడన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డిలో పరిశ్రమల కారిడార్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డి ప్రజలు గొప్ప తీర్పును ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అగ్రనేతలు రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే 10 సభల్లో పాల్గొనగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 23 సభల్లో, ప్రియాంక గాంధీ 26 సభల్లో పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 55 సభలకు హాజరు కాగా.. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ 10 సభల్లో పాల్గొని ప్రసంగించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 3 సభల్లో, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ భగేల్ 4 సభల్లో పాల్గొని ప్రచారం చేశారు.

# కాంగ్రెస్ ప్రకటనలపై నోటీసులు

- కర్నాటక ప్రభుత్వ ప్రకటనలపై ఈసి నజర్
- బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఇసి నోటీసులు జారీ

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్28)

బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల కమిషన్ మరో షాకిచ్చింది. ఇదివరకే రైతుబంధు నిధుల విడుదల నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఈసీ సూచించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాజాగా బీఆర్ఎస్ కు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ నోటీసులు జారీ చేశారు. స్కాంగ్రెస్ అని సంబోధిస్తూ ప్రకటనలు ఇవ్వడంపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయగా, పరిశీలించిన సీఈవో వికాస్ రాజ్ బీఆర్ఎస్ కు నోటీసులు ఇచ్చారు. 24 గంటల్లో నోటీసులపై వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఇకపోతే కర్నాటక ప్రభుత్వం తెలంగాణలో ప్రకటనలు ఇవ్వడంపైనా ఇసి స్పందించింది. వాటిని తక్షణం నిలిపివేయాలని, వివరణ ఇవ్వాలని కూడా కర్నాటక ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. తెలంగాణలో ఎన్నికలు వస్తున్నందున కాంగ్రెస్ పార్టీ వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ ఉంది. అయితే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన ఘటనపై తాజాగా ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటక ప్రభుత్వం తెలంగాణలో ప్రకటనలు ఇవ్వడంపై కేంద్ర ఎన్నికల సంఘం మండిపడింది. ఎన్నికల సమయంలో పక్క రాష్ట్రంలో ప్రకటనలు జారీ చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందికే వస్తుందని చెప్పింది. ఈ తప్పిదంపై మంగళవారం సాయంత్రం ఐదు గంటల్లోపు తమకు వివరణ ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. వెంటనే కర్ణాటక ప్రభుత్వ ప్రకటనలు తెలంగాణలో నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత శాఖ కార్యదర్శిపై చర్యలు ఎందుకు తీసుకోకూడదో చెప్పాలని లేఖలో రాసింది. గత కొన్ని రోజులుగా తెలంగాణలో కర్ణాటకకు సంబంధించిన ప్రకటనలు వస్తున్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుఇచ్చాయి. పదే పదే ఫిర్యాదులు వస్తుండడంతో




స్పందించిన ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. తమ ప్రకటనలను తెలంగాణలో ఇవ్వడంపై కర్ణాటక ప్రభుత్వం తమ నుంచి ఏ అనుమతులు పొందలేదని, కనీసం దరఖాస్తు కూడా చేసుకోలేదని ఎన్నికల సంఘం వెల్లడించింది. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీష్ రావు తన ప్రసంగంలో రైతుబంధు నిధుల విడుదలకు సంబంధించి ప్రస్తావించారు. 'మీరు సోమవారం టీ తాగే సమయానికి టింగ్ టింగ్ టింగ్ అంటూ రైతుల ఫోన్లకు నిధులు జమ అయినట్లు మెసేజ్ లు వస్తాయి.' అని అన్నారు. కాగా, సోమవారం గురునానక్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు ఉంది. కానీ, హరీష్ రావు సోమవారమే డబ్బులు పడతాయని ప్రకటించారు. ఈసికి పలు ఫిర్యాదులు వెళ్లడం వాటిని పరిశీలించిన ఎన్నికల సంఘం హరీష్ రావు వ్యాఖ్యలను, పత్రికల్లో వచ్చిన కథనాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించారని నిధుల విడుదలకు ఇచ్చిన అనుమతిని వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. 'రైతుబంధు' నిధుల విడుదలకు ఈసీ రెండు రోజుల క్రితం అనుమతిచ్చిన సమయంలో, ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో నిధుల విడుదల అంశాన్ని ప్రచారంలో ఎక్కడా ప్రస్తావించ వద్దనే షరతు విధించింది. ఈ పథకం పేరును ప్రస్తావిస్తూ, ఎన్నికల్లో లబ్ది పొందే వ్యాఖ్యలు చెయ్యొద్దని పేర్కొంది. 2018 అక్టోబరు 5న కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా చెల్లింపులను పూర్తి చేయాలని నిర్దేశించింది. అయితే, హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ నిబంధన ఉల్లంఘించారని ప్రస్తావిస్తూ అనుమతి వెనక్కు తీసుకుంటూ ఆదేశాలిచ్చింది.

# కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపుతా

- ప్రభుత్వం రాగానే ప్రత్యేకంగా భేటీ ఏర్పాటు చేస్తా
- పారిశుద్య, కాంట్రాక్ట్ కార్మికులతో భేటీలో రాహుల్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్28)

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అన్నారు. కాంగ్రెస్ గెలవగానే.. కార్మికులతో సీఎం సమావేశం అవుతారన్నారు. వారి సమస్యలపై చిత్తవుద్దితో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో ప్రచారానికి చివరి రోజైన మంగళవారం డెలివరీ బాయ్స్, ఆటో డ్రైవర్లు, జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు, గిగ్ వర్కర్లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ.. తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్టు ఉద్యోగులను అధికారులు వేధిస్తున్నారని సిబ్బంది ఆరోపించారు. తమకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టర్లు 11 గంటలు పనిచేయిస్తున్నారని కార్మికులు తెలిపారు. సదుపాయాలు అడిగితే ఉద్యోగం మానేయమంటున్నారని ఆవేదన చెందారు. డెలివరీ బాయ్స్, క్యాబ్, ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ.. పోలీసులు చలాన్లతో వేధిస్తున్నారన్నారు. తరచూ ప్రమాదాల బారినపడుతున్నామని డెలివరీ బాయ్స్ సైతం తమ బాధను రాహుల్‌కు చెప్పారు. సంపాదించినదంతా డీజిల్, పెట్రోల్‌కే సరిపోతుందని ఆటోడ్రైవర్లు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలు కల్పించాలని డెలివరీ బాయ్స్ విజ్ఞప్తి చేశారు. తమకు ప్రమాద బీమా కల్పించాలని డెలివరీ బాయ్స్ రాహుల్ గాంధీని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని రాహుల్ గాంధీ వారికి హామీ ఇచ్చారు. ఖైరతాబాద్‌లో కాంట్రాక్ట్ కార్మికులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం ఉదయం భేటీ అయ్యారు. డ్రైవర్స్, డెలివరీ బాయ్స్, శానిటరీ వర్కర్లు, హెల్త్ వర్కర్లతో కాంగ్రెస్ అగ్రనేత ముఖాముఖి నిర్వహించారు. డెలివరీ బాయ్స్ తమ కష్టాలు మొరపెట్టుకున్నారు. రోజుకు ఎంత డబ్బు వస్తుందని రాహుల్ ఆరా తీశారు. తమకు టూ వీలర్స్ ఇప్పించాలని, పెట్రోల్ రేట్ తగ్గించాలని డెలివరీ బాయ్స్ కోరారు. అటు సానిటరీ వర్కర్లు, హెల్త్ వర్కర్లు కూడా తమ సమస్యలను రాహుల్ ముందు ఏకరుపెట్టారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎంత కష్టపడినా గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గంటల కొద్దీ పని చేసినా తగినంత వేతనం రావడం లేదని సానిటరీ వర్కర్లు చెప్పుకొచ్చారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్ చేయలేదని తెలిపారు. తమపై దయచూపి



పర్మినెంట్ చేయాలని రాహుల్‌కు సానిటరీ వర్కర్లు వినతి చేశారు. తెలంగాణ సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని కాంట్రాక్ట్ వర్కర్లు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ సమస్యలు తీర్చాలని రాహుల్ గాంధీని కోరారు. గత పదేళ్లుగా తమ సమస్యలు తీరడం లేదని క్యాబ్ డ్రైవర్లు తెలిపారు. సంక్షేమ ఫలాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే అందుతున్నాయని అన్నారు. సంపాదించింది అంతా పెట్రోల్, డీజిల్‌కే పోతోందని.. చలానాలతో ట్రాఫిక్ పోలీసులు వేధిస్తున్నారని ఆటో డ్రైవర్లు వాపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మీ అందరి సమస్యలపై సీఎంతో మాట్లాడుతానని.. అన్నింటినీ పరిష్కరిస్తామని కాంట్రాక్ట్ కార్మికులకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం



- రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ వెల్లడి

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్28)

తెలంగాణలో కాంగ్రెస్ అధికారం ఏర్పాటు చేయబోతున్నది రాజస్థాన్ ముఖ్య మంత్రి అశోక్ గెహ్లాట్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి రానుందన్నారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం ఉంటే మిజోరం ఎందుకు వెళ్ళలేదని బీజేపీ అగ్రనేతలను ఉద్దేశించి అశోక్ గెహ్లాట్ అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో సర్కార్ ఆటోమోడ్‌లో నడుస్తోందన్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు బాగున్నాయని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని తెలిసి బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పోయాయన్నారు. రాజస్థాన్ లో పేపర్ లీకు కేసులో బాధ్యులపై కఠినంగా వ్యవహరించామన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీని బీజేపీ ప్రయోగిస్తోందని అన్నారు. అవినీతిలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని అశోక్ గెహ్లాట్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో స్పష్టమైన వ్యతిరేకత కానవస్తోందని అన్నారు.

# గెలిస్తే విజయయాత్ర.. లేదంటే శవయాత్ర..

- హుజూరాబాద్‌లో కౌశిక్ రెడ్డి సెంటిమెంట్ రాజకీయం

(నేటి ఫోకస్ న్యూస్-హుజూరాబాద్,నవంబర్28)

హుజురాబాద్ నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న కౌశిక్ రెడ్డి సెంటిమెంట్‌తో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ఫ్యామిలీతో ప్రచారం చేసిన కౌశిక్ రెడ్డి విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. తొలిసారి టికెట్ దక్కించుకున్న కౌశిక్ రెడ్డి కచ్చితంగా విజయాన్ని ముద్దాడాలని ఊరూవాడా కాలికి చక్రాలు కట్టుకొని తిరుగుతున్నారు. ఆయన ఈటెల రాజేందర్‌పై పోటీకి దిగారు. ఆయనతోపాటు భార్య, కుమార్తె కూడా ప్రచారంలో హుషారుగా పాల్గొంటున్నారు. చివరి రోజు ప్రచారంలో పాల్గొన్న కౌశిక్ రెడ్డి తనను కచ్చితంగా గెలిపించాలని అభ్యర్థించారు. గెలవడమో తన కుటుంబం ఆత్మహత్య చేసుకోవడమో రెండే మార్గాలని అభిప్రాయపడ్డారు. ప్రచారం చేసిన ప్రాంతంలోనే తమ శవాలు కనిపిస్తాయన్నారు. ప్రజలు ఓటు వేస్తే డిసెంబర్ 3 విజయాత్రకు వస్తానని... లేకుంటే డిసెంబర్ 4న తన శవయాత్రకు ప్రజలు రావాలి అన్నారు కౌశిక్ రెడ్డి. కారు గుర్తుపై పోటీ చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇస్తే తన తల ప్రజల కడుపులో పెట్టుకుంటానని హుజురాబాద్‌ను



కాపాడుకుంటానని అభివృద్ధి చేస్తానని అన్నారు. మాజీ మంత్రి ఈటలపై కౌశిక్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఈటల రాజేందర్ బీజేపీ తరఫున నిలబడ్డారు. గత ఎన్నికల సమయంలో ఈటల కారు గుర్తుపై పోటీ చేశారు. విజయం సాధించి మంత్రిగా కూడా పని చేశారు. కేసీఆర్‌తో విభేదాలు కారణంగా పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. చివరకు ఆయన తన పదవులన్నింటికీ రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లారు. అప్పటి వరకు కాంగ్రెస్‌లో ఉన్న కౌశిక్ రెడ్డి కారు ఎక్కారు. టికెట్ ఆశించారు. కానీ ఈటలపై గెల్లు శ్రీనివాస్‌ను పోటీకి దింపారు కేసీఆర్. ఆ ఎన్నికల్లో ఈటల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఇప్పుడు మరోసారి అదే రిపీట్ చేయాలని చూస్తున్నారు. ఈసారి ఈటల రాజేందర్ కేసీఆర్‌పై గజ్వేల్‌లో కూడా పోటీ చేస్తున్నారు.

## గజ్వేల్‌లో ఈటెలను గెలిపించాలి

మాదిగ ఉపకులాల సభలో మందకృష్ణ

(నేటి ఫోకస్ న్యూస్-గజ్వేల్,నవంబర్28)

హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో కేసీఆర్ అహంకారంపై ఈటల రాజేందర్ గెలిచారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్, మంద కృష్ణమాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. తెలంగాణను తమ జాగీరుగా భావిస్తున్న కేసీఆర్‌ను ఓడించడానికి బీజేపీ అభ్యర్థి ఈటల గజ్వేల్‌కు వచ్చారు. నాకు ఏ పదవి కావాలన్నా ఇచ్చే వారు ఉన్నారు. కానీ మాదిగ ఉద్యమం నీరు కారుతుందని తీసుకోలేదు. ఎస్సీ వర్గీకరణ చేస్తానని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది అందుకే నో కాంగ్రెస్ అన్నాను. కేసీఆర్‌కు మాదిగల పట్ల కృతజ్ఞతా భావం లేదు. అందుకే మాదిగలను అణిచి వేస్తుందని ఆరోపించారు. మాదిగలకు న్యాయం చేయడంతో పాటు వర్గీకరణకు ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. మోడీ ఇచ్చిన హామీతో బిజెపికి మద్దతు తెలిపామని అన్నారు. ఇక్కడ ఈటెలను గెలిపించడం ద్వారా కెసిఆర్ అహంకారాన్ని దెబ్బతాయాలన్నారు.

## కౌశిక్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు: ఈటెల

(నేటి ఫోకస్ న్యూస్-కరీంనగర్,నవంబర్28)

బీఆర్ఎస్ నేతలు బ్లాక్ మెయిల్ చేస్తే ఓట్లు రావని హుజురాబాద్ బీజేపీ అభ్యర్థి, మాజీమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ...'నన్ను గెలిపించుకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ఒకడు బ్లాక్ మెయిల్ చేస్తుండు. బ్లాక్ మెయిల్ చేస్తే ఓట్లు రావు బిడ్డా. ప్రశాంతంగా ఉన్న హుజూరాబాద్ గడ్డను బ్లాక్ మెయిల్‌కు వాడటం మంచిది కాదు. రాజకీయాలను ఇంతగా దిగజార్చడం చూస్తే బాధగా ఉంది.కేసీఆర్ రెండేళ్లు నన్ను రాసి రంపాన పెట్టాడు. కేసీఆర్‌ను బొంద పెట్టడమే అంతిమ లక్ష్యం అని ఈటల రాజేందర్ చెప్పారు.



## తెలంగాణలో మైనార్టీల సంక్షేమానికి కృషి

కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు ఒరిగిందేమీ లేదు
మీడియా సమావేశంలో హోంమంత్రి మహ్మూద్ అలీ

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్28)

తెలంగాణలో గంగా జమున తెహజీబ్ కొనసాగుతున్నదని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. 50 ఏండ్లుగా ముస్లింలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సెక్యులర్ తెలంగాణ కొనసాగుతున్నదని చెప్పారు. ముస్లిం బిడ్డల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటుచేశామన్నారు. పేద ముస్లిం ఆడబిడ్డలకు షాదీ ముబారక్ ఒక వరమని తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మైనార్టీ నేతలతో కలిసి మంత్రి మహమూద్ అలీ మీడియాతో మాట్లాడారు. పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందిస్తున్నామన్నారు. 3 వేల మంది విద్యార్థుల విదేశీ విద్యకు సహాయం చేశామని తెలిపారు. మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్యకు రూ.20 లక్ష స్కాలర్‌షిప్ ఇస్తున్నామన్నారు. ముస్లింలలో వృత్తిదారులకు రూ.లక్ష మైనార్టీ బంధు సాయం అందిస్తున్నామని వెల్లడించారు.మైనార్టీల సంక్షేమానికి ఏడాదికి రూ.2,200 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే అనేక రెట్లు ఎక్కువ బ్జడెట్ అన్నారు. అన్ని సంక్షేమ పథకాలు మైనార్టీలకు అందుతున్నాయని చెప్పారు. కులం, మతం చూడకుండా అన్నివర్గాలకు ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని వెల్లడించారు. అన్ని మతాలవారి పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు.

## రెండ్రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు

మూడ్రోజుల పాటు మద్యం దుకాణాల మూత

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్-నవంబర్28)

తెలంగాణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఈనెల 30న తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో 29,30) తేదీల్లో హైదరాబాద్ పరిధిలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ హైదరాబాద్ కలెక్టర్ మంగళవారం ప్రకటించారు. తిరిగి డిసెంబర్ 1న యదావిధిగా విద్యాసంస్థలు నడవనున్నాయని వెల్లడించారు. ఇదిలావుంటే ఎన్నికల నేపథ్యంలో మూడ్రోజుల పాటు మద్యం దుకాణాలను బంద్ చేశారు. బార్లు కూడా బంద అయ్యాయి. మంగళ,బుధ, గురువారాలు వీటిని మూసేసారు. ఈనెల 30న పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి భద్రతను పెంచారు. సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనుండగా.. నేటి నుంచి 3 రోజులపాటు మద్యం దుకాణాలు మూసివేసారు. పోలింగ్ ముగిసే 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. వైన్స్, బార్లు మూసివేయాలని ఇప్పటికే ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్‌కు రెండ్రోజల మందు నుంచే మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆదేశాలు ఉల్లంఘించి మద్యం దుకాణాలు తెరిస్తే లైసెన్స్‌లు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే భారీగా మద్యం, డబ్బులు నియోజక వర్గాలకు చేరినట్లు తెలిసింది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం,నగదులను కూడా సరఫరా చేస్తున్నట్లు తెలిసింది.

# తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

- మార్పు తెలంగాణ నుంచే ప్రారంభం
- జాతీయ రాజకీయాల్లో మార్పులకు ఇక్కడే నాంది
- సంపూర్ణ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు
- మీడియా సమావేశంలో తుమ్మల, పొంగులేటి వెల్లడి


(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్28)

తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలే కాదు.. జాతీయ రాజకీయాలను కూడా ప్రభావితం చేయబోతున్నాయని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. మార్పు తెలంగాణ నుంచే రాబోతున్నదని అన్నారు. తెలంగాణలో సంపూర్ణ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నదని అన్నారు. ఖమ్మం సాయి గణెశ్ నగర్‌లో పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీపీఐ నారాయణతో కలిసి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకిచ్చిన మాట సోనియా నిలబెట్టుకుని తెలంగాణ ఇచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో సహజ వనరులను దోచుకున్నారు. చివరకు ఆ కుటుంబం లిక్కర్‌ను కూడా వదిలిపెట్టలేదు. రాష్ట్రంలో ఉన్న సహజ సంపదనంతా దోచుకున్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా జిల్లా అభివృద్ధికి కృషి చేశాం. మీ అందరి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మేము రాబోయే రోజుల్లో నడుచుకుంటాం. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రజల విముక్తి కోసం పోరాడుతోందని, ఈ ఎన్నికలలో ఒక్క సీటు తీసుకుని 118 సీట్లలో సిపిఐ నేతలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నారని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణలో బెదిరింపులకు భయపడకుండా ప్రలోభాలకు లొంగకుండా నిజాలు నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తున్న మీడియా సంస్థలు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. నరరూప రాక్షసుడి పాలన అంతమొందించాలని అన్ని పార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపాయన్నారు. ఇక వార్ వన్ సైడ్ అని, కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంశివరావుతో సహ అందరు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం చిత్తశుద్ధితో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేస్తున్నారు. ఆర్టీసీని అడ్డం పెట్టుకుని దుర్మార్గాలకు, దోపిడీకి పాల్పడ్డారని, ఆర్టీసీ కార్మికులు ఆందోళనలో ఉన్నారని, సింగరేణి కార్మికులను కంటికిరెప్పలా కాపాడుకుంటామని పొంగులేటి అన్నారు. రైతు బంధును అడ్డం పెట్టుకుని సీఎం కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని, నోటిఫికేషన్‌కు ముందు ఎందుకు రైతు బంధు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. దుర్మార్గంగా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లుతున్నారని, రైతు బంధు అడ్డుకున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు వ్యాఖ్యలవల్లే ఎలక్షన్ కమిషన్ రైతు బంధు నిలిపి వేసిందని, దీనికి హరీష్ రావే కారణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసం చేస్తోందని పొంగులేటి విమర్శించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ నేత ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని, డిసెంబర్ నెలాఖరులోగా రైతుల ఖాతాలలో నగదు జమచేస్తామని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ మానస పుత్రికని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి



తీరుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలేరు నియోజకవర్గంలో తనను ఓడించటానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని చేశారని, వందల కోట్ల అవినీతి సొమ్ము విచ్చలవిడిగిగా వెదజల్లుతున్నారన్నారు. పాలేరులో కేసీఆర్ ఆటలు సాగవని, తాను గెలవడం ఖాయమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు.

నేటి ఫోకస్ న్యూస్
బుధవారం, 29 నవంబర్, 2023




**'కాంతార' సినిమాతో టాక్** ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగ్రా నిలిచాడు కన్నడ యాక్టర్ రిషబ్ శెట్టి. ఈ టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తెరకెక్కించిన కాంతార బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. కాగా ఇప్పుడు రిషబ్ శెట్టి దర్శకత్వంలో కాంతార ప్రీక్వెల్?గా వస్తుంది 'కాంతార చాప్టర్ -1. కాంతార చాప్టర్ 1 ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్ కూడా విడుదల చేసింది. కాంతారను మించిన విజువల్స్ బాక్సాఫీస్ వద్ద మోత మోగించడం ఖాయమని టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు రిషబ్ శెట్టి.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రంలో వివిధ ఇండస్ట్రీల నుంచి 15 మంది పాపులర్ యాక్టర్లు కనిపించబోతున్నారన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌కు ఏ మాత్రం తగ్గకుండా ఉండేలా టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ నుంచి 15 మంది యాక్టర్లను తీసుకోబోతున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే కాంతార చాప్టర్ 1 ఘనవిజయం సాధించడం ఖాయమైపోయినట్టేనంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ప్రస్తుతానికి ఇది గాసిప్ మాత్రమే అయినా ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు సినీ జనాలు. తొలిపార్టును రూ.16 కోట్లలోపే తెరకెక్కించిన రిషబ్ శెట్టి.. ప్రీక్వెల్ కోసం రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. రిషబ్ శెట్టి టీం ఒక్క ప్రీ ప్రొడక్షన్ కోసమే రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు జోరుగా టాక్ నడుస్తోంది. హొళంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజనీష్ లోకనాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు. మొత్తానికి విడుదలకు ముందే కొత్త కొత్త అప్‌డేట్స్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది కాంతార చాప్టర్ 1.

# కాంతారా ప్రీక్వెల్‌లో ప్రముఖ నటులు



# బన్నీతో కలిసి నటించాలనుంది

## మనసులో మాట బయటపెట్టిన కృతిసనన్

**బాలీవుడ్ స్టార్ హీరోయిన్** కృతి సనన్ ఈ ఏడాది 'ఆదిపురుష్' మూవీతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో రామాయణం ఆధారంగా తెరకెక్కిన సినిమా ప్లాప్ అయినా ఇందులో సీత పాత్రలో కృతి సనన్ నటన ఆడియన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ఇటీవల ఈ ఏడాది ఉత్తమ నటిగా నేషనల్ అవార్డు అందుకొని అందరి దృష్టిని ఆకర్షించింది. ఇదే వేడుకలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో కలిసి కృతి సనన్ దిగిన ఫోటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ గా మారింది. అదే సమయంలో తనకు బన్నీతో కలిసి నటించాలని ఉందని కూడా చెప్పింది. తాజాగా ఇదే విషయంపై మరోసారి స్పందిస్తూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది కృతి సనన్. 'అల్లు అర్జున్‌ను మొదటిసారి జాతీయ అవార్డుల వేడుకలో ప్రత్యక్షంగా చూశాను. అప్పుడు మేమిద్దరం ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. ఆయన అద్భుతమైన నటుడు. తన నటనకి నేను అభిమానిని. చాలా తెలివైన వ్యక్తి. బన్నీతో కలిసి పనిచేసే క్షణం కోసం ఎంతో ఆసక్తి ఎదురు చూస్తున్నా. ఎవరైనా దర్శకుడు మా ఇద్దరితో సినిమా తీయాలని ఆశిస్తున్నా. ఇది త్వరగా జరగాలని కోరుకుంటున్నా' అంటూ మరోసారి తన మనసులో కోరికను బయట పెట్టింది కృతి సనన్. బన్నీతో కలిసి నటించాలని ఉందని ఈ హీరోయిన్ చెప్పడం ఇది మొదటిసారి కాదు. తనకు నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా అభినందిస్తూ బన్నీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టగా దానికి ఆమె స్పందిస్తూ.. 'మీతో కలిసి నటించాలని ఉంది' అంటూ రిప్లై ఇచ్చింది. అలా సందర్భం వచ్చిన ప్రతిసారి బన్నీతో కలిసి నటించాలని ఉందని చెప్పడం ఫ్యాన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. దీంతో కృతి సనన్ కామెంట్స్‌కి ఏకీభవిస్తూ ఫ్యాన్స్ సైతం మీకు కచ్చితంగా బన్నీతో నటించే ఛాన్స్ వస్తుందంటూ సోషల్ మీడియా వేదికగా తమ ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇదిలా ఉంటే కృతి సనన్ ఈమధ్య నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాను నిర్మాతగా తీస్తున్న ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. 'మహిళా ప్రాధాన్యం ఉన్న సినిమాలను తీయాలనుకుంటున్నాను. ప్రస్తుతం నిర్మిస్తున్న 'దో పత్తి' అనే సినిమా సవాళ్లతో కూడుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్ కి నిర్మాతగా వ్యవహరించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా' అని చెప్పుకొచ్చింది కృతి సనన్.



## లేడీస్ టైలర్ జంటతో షష్టిపూర్తి

◆ గోదావరి పరిసరాల్లో చిత్రీకరణ

రూపేష్ కథానాయకుడిగా నిర్మిస్తున్న సినిమా 'షష్టిపూర్తి'లో రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 37 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్ష సింగ్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రాన్ని పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ 80 శాతం పూర్తి అయినట్లుగా మేకర్స్ తెలిపారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఈ సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ విడుదల అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. లుక్ చాలా బావుందని, దర్శకుడు పవన్ ప్రభకు ఇది తొలి చిత్రమైనప్పటికీ చక్కగా డిజైన్ చేశారని, సినిమా ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ.. పిల్లలు ఎవరైనా తమ తల్లిదండ్రుల పెళ్లి చూడలేరు. షష్టిపూర్తి ద్వారా ఆ లోటు తీర్చుకునే అవకాశాన్ని భగవంతుడు కల్పించాడు. ఆ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. కొంత టాకీ, ఇంపార్టెంట్ యాక్షన్ సీన్ ఒకటి బ్యాలెన్స్ ఉంది. ఆ యాక్షన్ సీన్ కోసం మా హీరో రూపేష్ స్పెషల్ ట్రైనింగ్ తీసుకుంటు న్నారు. 'లేడీస్ టైలర్' తర్వాత రాజేంద్ర ప్రసాద్ , అర్చన కలిసి నటిస్తున్న చిత్రమిది. వారిద్దరూ ఇందులో అందరినీ ఆశ్చర్యపరుస్తారు. ఓ రెట్రో ఎపిసోడ్ కూడా వాళ్లపై తీశాం. వాళ్ళిద్దరూ 30 ఏళ్ళ క్రితం ఎలా ఉండేవారో ఆ సీన్‌లో అలా ఉంటారు. యానాం సమీపంలోని తాతపూడిలో తీశాం. సినిమాలో మొత్తం 80 లొకేషన్లు ఉన్నాయి.



# రష్మిక ప్రధాన పాత్రలో 'ది గర్ల్ ఫ్రెండ్'

**నేషనల్ క్రష్ రష్మిక** మందన్నా ప్రధాన పాత్రలో నటించబోతోన్న చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంటే ఈ సినిమాపై సినీ ప్రియుల్లో ఆసక్తిని కలిగించింది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రాన్ని 'చి.ల.సౌ, మన్మథుడు 2' చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా పేరు తెచ్చుతున్న రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్నారు. విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మాతలు. ఈ సినిమా తాజాగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లో లాంఛనంగా ఈ సినిమాని మేకర్స్ ప్రారంభించారు. చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ నివ్వగా, డైరెక్టర్ మారుతి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. 'బేబి' సినిమాతో సంచలనాన్ని క్రియేట్ చేసిన డైరెక్టర్ సాయి రాజేష్ ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. వైవిధ్యమైన ప్రేమ కథతో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. మేకర్స్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రజంట్ ట్రెండ్‌కి కావాల్సిన అన్ని అంశాలతో ఈ సినిమా తెరకెక్కుతోం దని, సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని తెలిపారు.

